క్లుప్తంగా

వికారాబాద్‌లో కలిపే వరకు పోరాటం



గండేడ్: మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని ఉమ్మడి జిల్లా అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు బోరు కృష్ణయ్య పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో వెన్నాచేడ్ గ్రామానికి చెందిన యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గండేడ్ మండలాన్ని మహబూబ్‌నగర్ జిల్లాలో కలపడం వల్ల యువత భవిత నాశనమవుతోందన్నారు. సంఘం సభ్యులు బాల్‌రాజ్, నవీన్, ఆంజనేయులు, విశ్వతేజ, వెంకటయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రెమా వర్షిప్ సెంటర్‌లో పాస్టర్స్‌డే



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని రెమా వర్షిప్ సెంటర్‌లో ఆదివారం ప్రపంచ పాస్టర్స్‌డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ బీఎస్ పరంజ్యోతిని ఘనంగా సన్మానించారు. సంఘ పెద్ద దేవయ్య మాట్లాడుతూ పరలోక ప్రతినిధులుగా ఉంటూ దేవునికి విశ్వాసులకు మధ్య వారధులుగా ఉంటున్న పాస్టర్ల సేవలు వెలకట్టలేనివని అన్నారు. అనిల్, లక్ష్మన్న, బలరాం, భరత్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలేదీక్షలు



కోయిల్‌కొండ: గార్లపహాడ్‌ను మండలంగా ప్రకటించాలని సాధనసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలేదీక్షలు ఆదివారంతో 260వరోజు పూర్తి చేసుకుందని కోకన్వీనర్ వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని కోరారు.

జాతీయ అవార్డుకు ఎంపికైన ఊటకుంట

బాలానగర్: ఊటకుంట తండా బహుజన సాహిత్య జాతీయ అకాడమీ అవార్డుకు ఎంపికైనట్లు సర్పంచ్ లలిత ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో అవార్డుకు ఎంపికైనట్లు వివరించారు. ఈ నెల 15న ఢిల్లీలో జరిగే జాతీయ కమిటీ సదస్సులో అవార్డును అందుకోనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ప్రొసీడింగ్ పత్రాన్ని అందుకున్నట్లు వివరించారు.

అభినందన

మహబూబ్‌నగర్ క్రీడలు: సెర్బియాలో ఇటీవల జరిగిన సీఎంఏఎస్ ఓపెన్ వాటర్‌ఫిన్ స్విమ్మింగ్ వరల్డ్ మాస్టర్స్ చాంపియన్‌షిప్‌లో 3కేఎం మోనోఫిన్ విభాగంలో బంగారు పతకం, 1కేఎంలో రజతపతకం సాధించిన జిల్లాకు చెందిన క్వీనీ విక్టోరియా గంధంను ఆదివారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

పెన్షన్ ఉద్యోగులకు మధ్యంతర భృతి పెంచాలి



నారాయణపేట: పెన్షన్ ఉద్యోగుల మధ్యంతర భృతిని 5నుంచి 15 శాతానికి పెంచాలని విశ్రాంతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మనోహర్ ప్రసాద్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం సిటిజన్స్ క్లబ్‌లో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు.. ఈహెచ్‌ఎస్ కార్డును మంజూరుచేసి క్యాష్‌లేస్ వైద్యం అందించాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రఘునాథ్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి సంతోష్‌కుమార్, కోశాధికారి టి.సత్యనారాయణ, మండల అధ్యక్ష కార్యదర్శి జయతీర్థ, బాల్‌రాజ్ , ఎంఎస్ కుమార్, సూర్యప్రకాష్, భాస్కర్, బుచ్చిరెడ్డి, అనంతమ్మ, చందూలాల్, శంకర్, కనకప్ప తదితరులు పాల్గొన్నారు.

పల్లెల రూపురేఖలు మారాయి

అడ్డాకుల: కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయడానికి బీఆర్‌ఎస్ శ్రేణులు కృషి చేయాలని, తనను మరోసారి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మూసాపేట మండలంలోని తాళ్లగడ్డ, అచ్చాయపల్లి, జానంపేట, పోల్కంపల్లి, నందిపేట, వేముల, మూసాపేట గ్రామాల్లో ఆదివారం ఆయన పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కల్యాణలక్ష్మి, గృహలక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో లెక్కకు మించి అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. పల్లెల రూపురేఖలు మారాయని, అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించామన్నారు. ఓట్ల కోసం వచ్చే ప్రతిపక్షాల మాటలను నమ్మవద్దన్నారు. తప్పుడు హామీలతో ప్రజలు మభ్యపెట్టేందుకు వస్తున్నారని, వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, ఎంపీపీ కళావతి, విండో అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు లక్ష్మినర్సింహ్మా, సర్పంచులు శ్రీకాంత్‌రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాసులు, అరుణ, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అచ్చాయపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర: డోకూర్‌కి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం అన్నాసాగర్‌లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. బోయ శ్రీనివాసులు, పి.రాములు, రమేశ్‌గౌడ్, ఎస్.రాములు, నాగేశ్, సత్యన్న, ఆశన్న, అరుణ్, భాస్కర్ తదితరులు ఉన్నారు. పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి మండల నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఫ్లెక్సీ

అడ్డాకుల: అచ్చాయపల్లిలో ఆదివారం పంచాయతీ భవన శంకుస్థాపనకు వచ్చిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సర్పంచ్ బోయిని చంద్రశేఖర్ ఏర్పాటు చేయించిన ఫ్లెక్సీని చూసి ఆసక్తిగా చదివారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామానికి వచ్చిన అన్ని రకాల పథకాలు, లబ్ధిదారులు, కేటాయించిన నిధులు, ఖర్చులతో కూడిన పూర్తి వివరాలను ఫ్లెక్సీలో పొందుపర్చడంతో ఆయనను అభినందించారు. అన్ని గ్రామాల్లో ఇలా ఏర్పాటు చేస్తే బాగుంటుందని జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్‌కు ఎమ్మెల్యే సూచించారు.

ఆశావర్కర్ల వంటావార్పు



వంటవార్పులో కాంగ్రెస్ నాయకులు

బాలానగర్: మండల కేంద్రంలో ఆదివారం సమ్మెలో భాగంగా కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఆదిరమణారెడ్డి తోడ్పాటుతో ఆశావర్కర్ల వంటావార్పు నిర్వహించారు. మండల అధ్యక్షుడు శంకర్‌నాయక్, రాజేశ్వర్‌రెడ్డి, యాదయ్య, రాఘవేందర్, లక్ష్మణ్,హతిరాం, శ్రీనివాస్, రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట: ఆశ వర్కర్ల నిరసన ఆదివారం సైతం కొనసాగింది. కార్యక్రమంలో నిర్మల, పద్మ, మాధవి, అనసూయ, శ్రీమతి, లక్ష్మి తదితరులు ఉన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభించిన చైర్‌పర్సన్

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో జౌఖినగర్ కాలనీ నుంచి రాంలాల్ పెట్రోల్ బంక్ వరకు నిర్మించే సీసీరోడ్డు నిర్మాణ పనులకు చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ మహమూద్‌షేక్, ఏఈ ప్రవీణ్‌రెడ్డి, కౌన్సిలర్ లత, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు. టీయూఎఫ్ఐడీసీ ద్వారా మొత్తం రూ.12కోట్లు మంజూరు కాగా వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు.

రాష్ట్రస్థాయి టోర్నీలో సత్తాచాటాలి



రగ్బీ క్రీడాకారులతో ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు

మహబూబ్‌నగర్ క్రీడలు: రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో జిల్లా జట్లు సత్తాచాటాలని అండర్‌-19 ఎస్‌జీఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి పాపిరెడ్డి, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని మెయిన్ స్టేడియంలో ఆదివారం అండర్‌-19, అండర్‌-17 విభాగాల ఉమ్మడి జిల్లా బాల, బాలికల రగ్బీ జట్ల ఎంపికలు నిర్వహించారు. ఎంపికలకు సుమారు 200 మంది బాల, బాలికలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు ఆటల్లో ప్రతిభచాటి జాతీయస్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్‌మోహన్‌గౌడ్, నిరంజన్‌రావు, వ్యాయామ ఉపాధ్యాయులు ఉమాపతిరెడ్డి, సత్యనారాయణ, నర్సింహారెడ్డి, మొగులాల్, గులాం అఫ్రోజ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ



దేవరకద్ర: బల్సుపల్లి గ్రామంలో ఆదివారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. సర్పంచ్ సరోజ, బీఆర్‌ఎస్ నాయకుడు శంకర్ చీరలను అందజేశారు. కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నందిపేటలో ఇరువర్గాల ఘర్షణ



అడ్డాకుల: నందిపేటలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు, గృహలక్ష్మి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమం అనంతరం ఆయన వెళ్తుండగా కాంగ్రెస్ నాయకులు అడ్డు వెళ్లి చాలా మంది అనర్హులకు ఇళ్ల స్థలాలు, గృహలక్ష్మి పత్రాలను మంజూరు చేశారని ప్రశ్నించారు. ఈక్రమంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు ఆయన ఎదుటే తోపులాటకు దిగారు. ఎమ్మెల్యే వెళ్లిపోయిన తర్వాత కూడా ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఒకరినొకరు దూషించుకుంటూ తోపులాడుకున్నారు. లబ్ధిదారులతో బీఆర్‌ఎస్ నాయకులు డబ్బులు వసూలు చేశారని కాంగ్రెస్ నేతలు ఆరోపించడంతో వాతావరణం మరింత వేడెక్కింది. అరగంట పాటు గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈక్రమంలో పోలీసులు ఇరువర్గాలను అక్కడి నుంచి పంపించి తోపులాటను అడ్డుకున్నారు.

ఎస్‌ఐపై డీఎస్పీకి ఫిర్యాదు

మహబూబ్‌నగర్ క్రైం: మూసాపేట ఎస్‌ఐ శ్రీనివాస్‌పై నందిగామకు చెందిన లక్ష్మీకాంత్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్ ఆదివారం రాత్రి మహబూబ్‌నగర్ డీఎస్పీ టి.మహేష్‌కు ఫిర్యాదు చేశారు. నందిగామలో జరిగిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరరెడ్డి కార్యక్రమంలో భాగంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లిన నేపథ్యంలో ఎస్‌ఐ శ్రీనివాస్ తమను అసభ్యపదజాలంతో దూషించాడని, చంపుతానని బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

కాంగ్రెస్‌కు ప్రజల్లో విశేష ఆదరణ



కరపత్రాలను ఆవిష్కరించిన మల్లురవి ఇతర కాంగ్రెస్ నాయకులు



మహమ్మదాబాద్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

మహమ్మదాబాద్: తెలంగాణలో వచ్చే రోజులన్నీ కాంగ్రెస్‌వేనని పరిగి మాజీ ఎమ్మెల్యే టీ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ఆరుగ్యారంటీ పథకాల ప్రచార కార్యక్రమంలో ఆదివారం పాల్గొన్నారు. మహమ్మదాబాద్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ప్రాజెక్టుల దోపిడీతో పాలమూరు- రంగారెడ్డి ప్రజలను మోసం చేశారని తెలిపారు. కమిషన్ల కోసమే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను ప్రారంభించారన్నారు. ఈసందర్భంగా పలువురు పార్టీలో చేరారు. మండల అధ్యక్షుడు కేఎం నారాయణ, టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాములు, జిల్లా నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ రూరల్: ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి విశేష ఆదరణ ఉందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బ్రహ్మయ్య అన్నారు. ఆదివారం కోటకదిరలో మండల అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో విజయం సాధించి సోనియాగాంధీ రుణం తీర్చుకుందామన్నారు. అసెంబ్లీ యువజన అధ్యక్షుడు చంద్రశేఖర్, మాజీ సర్పంచ్‌లు మాధవరెడ్డి, గోవింద్‌యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట: పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవి ఆధ్వర్యంలో ఆదివారం డీసీసీ ప్రధాన కార్యదర్శి బంగ్లారవి ఏర్పాటు చేసిన కాంగ్రెస్ గ్యారెంటీ పథకాల కరపత్రాలను హైదరాబాద్‌లో విడుదల చేశారు. పీసీసీ స్పోక్స్ పర్సన్ ధారా భాస్కర్, వెంకటేష్, జంగన్న, రాంచంద్రయ్య,శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

స్వరాష్ట్రంలోనే కులవృత్తులకు గౌరవం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): తెలంగాణలోనే కులవృత్తులకు గౌరవం లభించిందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం శిల్పారామంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో 200 మంది లబ్ధిదారులకు రూ. లక్ష చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. అన్ని కులాల వారికి హైదరాబాదుతో పాటు, జిల్లా కేంద్రంలోనూ కమ్యూనిటీహాల్‌లను నిర్మించామని పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

పట్టణంలోని వీరన్నపేట్‌కు చెందిన పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఫాంహౌస్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

శంకుస్థాపనలు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణంలో ఎనిమిదో రోజు ఆదివారం వివిధ వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. క్రిస్టియన్‌పల్లిలోని గౌతమబుద్ధనగర్‌లో దేవాంగకుల కమ్యూనిటీ హాల్‌కు, సమీపంలోనే జిల్లా బిల్డింగ్ పెయింటర్స్ అసోసియేషన్ భవనానికి భూమిపూజ చేశారు. కౌన్సిలర్ రాణి, బిల్డింగ్ పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విశ్వనాథ్, గౌరవాధ్యక్షుడు వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి ఎం.డి.నసీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన నగరాలకు దీటుగా..

ప్రధాన నగరాలకు దీటుగా పాలమూరును తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పట్టణంలోని రహదారులను, జంక్షన్‌లను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పిస్తాహౌస్ నుంచి పాలకొండ మీదుగా వెళ్లే బైపాస్ రహదారిలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ఆయన ప్రారంభించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. గతంలో బైపాస్ ఏర్పాటుపై ప్రభుతాలు నిర్లక్ష్యంగా వ్యవహరించాయని విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం వెంటనే వేగంగా పూర్తిచేసిందని వివరించారు. అంతేకాకుండా అందంగా తీర్చిదిద్దామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లాకేంద్రంలోని బైపాస్ రహదారిలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్

మాట నిలబెట్టుకున్న మంత్రి



చెక్కును అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ రూరల్: నీట్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించి నల్గొండ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు పొందిన నిరుపేద విద్యార్థిని ఆకాంక్షకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అండగా నిలిచారు. కోడూర్‌కి చెందిన ఈట ఆకాంక్ష ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఎంబీబీఎస్ కోర్సులో ప్రవేశానికి పడుతున్న ఇబ్బందుల గురించి గతంలో సాక్షి దినపత్రిక వెలుగులోకి తీసుకువచ్చింది. ఈ నేపథ్యంలో మంత్రి ఆమెకు భరోసా ఇచ్చారు. ఆ మాట ప్రకారం రెడ్‌క్రాస్ విద్య నిధి సంస్థ ద్వారా ఆదివారం రూ. లక్ష ఆర్థికసాయం చెక్కును అందజేశారు. ఎంబీబీఎస్ పూర్తయ్యే వరకూ అండగా ఉంటామన్నారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, ముడా చైర్మన్ వెంకన్న , డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, జిల్లా రైతు బంధు అధ్యక్షుడు గోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేష్, మున్సిపల్ వైస్‌చైర్మన్ తాటిగణేష్, కోడూర్ సర్పంచ్ బి.శ్రీకాంత్‌గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

పనిచేసే ప్రభుత్వానికి అండగా నిలవాలి



చర్లపల్లిలో పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల: పనిచేసే ప్రభుత్వానికి మద్దతు పలికి అండగా ఉండాలని, భవిష్యత్తు బాగుండాలంటే సీఎం కేసీఆర్ పాలనలోనే అది సాధ్యమని ఎమ్మెల్యే సి. లక్ష్మారెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. చర్లపల్లిలో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ, ముదిరాజ్ సంఘం భవన నిర్మాణ శంకుస్థాపన చేశారు. బూర్గుపల్లిలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభం, బతుకమ్మ చీరలను పంపిణీ, గంగాపూర్‌లో రైతువేదిక ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. బాదేపల్లి నుంచి బోయలకుంటకు చేపట్టే బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు సీఎం కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభించారని వివరించారు. గత ప్రభుత్వాలు పాలమూరుకు చేసేందేమీ లేదన్నారు. పోలేపల్లి సెజ్‌లో పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో కృషి చేసినట్లు వివరించారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక:

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నివాసంలో వివిధపార్టీలకు చెందిన పలువురు నాయకులు ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభకు తరలివెళ్లిన ముదిరాజ్‌లు

గండేడ్: ముదిరాజ్ మహాసభకు మండలం నుంచి నాయకులు భారీగా తరలివెళ్లారు. ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ముదిరాజ్ మహాసభ నిర్వహించినట్లు వివరించారు. మండల సంఘం ప్రధానకార్యదర్శి కేశవులు, ఉపాధ్యక్షులు అంజిలయ్య, వెంకటయ్య, తాలుకా సలహాదారు నర్సప్ప, నర్సింలు , పులగారి కృష్ణ, శ్రీనివాస్, రఘవేందర్ తదితరులు ఉన్నారు.



సమావేశానికి వెళ్తున్న నాయకులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు

గండేడ్: సమసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని ప్రధాన వక్త గౌరయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం 1985–86 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. నాటి ఉపాధ్యాయులను ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు సన్మానించారు. కార్యక్రమానికి వచ్చిన వారికి మెమొంటోలు అందజేశారు. భద్రయ్య, చెన్నారెడ్డి, బుగ్గయ్య సాయన్నలతో పాటు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆల్‌స్టైల్ కరాటే టోర్నీలో విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులతో కరాటే మాస్టర్లు

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా కేంద్రంలోని స్వర్ణకార భవన్‌లో ఆదివారం జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే డూ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఆల్‌స్టైల్ కరాటే చాంపియన్‌షిప్‌లో తమ విద్యార్థులు ప్రతిభచాటినట్లు పట్టణ ఉపాధ్యక్షుడు, సీనియర్ కరాటే మాస్టర్ నవీన్‌కుమార్ తెలిపారు. ఈ పోటీల్లో విద్యార్థులు 12 బంగారు పతకాలు, 14 రజత పతకాలు, 8 కాంస్య పతకాలు సాధించినట్లు వివరించారు. విద్యార్థులను జీకే మాస్టర్ షోటోకాన్ చీఫ్ జి.క్రిష్ణయ్య, ఇతర కరాటే మాస్టర్లు అభినందించి ట్రోఫీలు, సర్టిఫికెట్లు అందజేశారు.

మండల కమిటీ ఏర్పాటు

బాలానగర్: మండల కేంద్రంలోని భవానీమాత ఆలయం వద్ద ఆదివారం రజకసంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చిట్యాల శంకర్, ఉపాధ్యక్షుడిగా సీ.చెన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా భాస్కర్, కోశాధికారిగా నవీన్ కుమార్, కార్యదర్శిగా నవీన్ కుమార్, జైపాల్‌లతోపాటు పలువురు సభ్యులుగా ఎన్నికయ్యారు.